ఆదివారం 19 జనవరి 2025

తెలంగాణ గీతం

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 • సంచిక : 71 • పేజీలు : 4 • వెల రూ. 4/-

రంగారెడ్డి, నల్గొండ,ఖమ్మం, మెదక్, యాదాద్రిభువనగిరి,సూర్యాపేట,వరంగల్, నాగర్ కర్నూల్, హైదరాబాద్,వికారాబాద్, మహబూబ్నగర్, జనగాం, ములుగు,

విలేకరులు కావలెను

రిపోర్టర్లు కావలెను తెలంగాణలో తెలంగాణ గీతం తెలుగు దినపత్రిక కోసం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ మరియు మండలాల వారీగా రిపోర్టర్స్ కావలెను సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8985188834

పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహించింది

- ఉగ్రవాదాన్ని పెంచి పోషించడం పాకిస్థాన్ పాలిట శాపమైంది
- ఉగ్రవాదం క్రమంగా పాక్ రాజకీయాల్లోకి ప్రవేశిస్తోందన్న జైశంకర్
- సీమాంతర ఉగ్రవాదాన్ని అణిచి వేయాలని భారత్ సహా పలు దేశాలు కోరుతున్నాయని వెల్లడి
- ప్రపంచవేదికపై భారత్ ఓ నమ్మకమైన భాగస్వామి అన్న జైశంకర్

తెలంగాణతో కలిసి పనిచేసేందుకు

సింగపూర్ ఆసక్తి

- పలు రంగాలలో భాగస్వామ్యం కోసం ఇరుపక్షాల మధ్య చర్చలు
- సింగపూర్ పర్యావరణ, వాణిజ్య ఇన్‌చార్జ్ మంత్రి గ్రేస్ ఫు హై యిన్‌తో సీఎం, తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం భేటీ
- తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను సక్సస్ చేయడంలో తెలంగాణతో భాగస్వామ్యం కావడానికి సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హై యిన్ సానుకూలం

సింగపూర్

సింగపూర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండో రోజు పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా సింగపూర్ పర్యావరణ, వాణిజ్య ఇన్‌చార్జ్ మంత్రి గ్రేస్ ఫు హై యిన్‌తో సీఎం, తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం భేటీ అయ్యింది. పలు రంగాలలో భాగస్వామ్యం కోసం ఇరుపక్షాల మధ్య చర్చలు జరిగాయి. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చర్చల్లో పాల్గొన్నారు. పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాలు, నీటి నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, క్రీడలు, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం మరియు సాంకేతికత రంగాలలో తెలంగాణలో ఉన్న పెట్టుబడి అవకాశాలను సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను సక్సస్ చేయడంలో తెలంగాణతో భాగస్వామ్యం కావడానికి సింగపూర్ - మిగతా3లో

ఢిల్లీ ప్రజలు అమాయకులు కాదు..

రేవంత్ అబద్ధాలను నమ్మరు

- కులగణనతో రేషన్ కార్డులకు ఎందుకు ముడిపెట్టారు
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హరీశ్‌రావు
- రేషన్ కార్డుల ఎంపిక గ్రామాల్లోనే జరగాలని డిమాండ్
- ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు ఇవ్వరా?
- ఎకరంలోపు భూమి ఉన్నవారికి కూడా ఆత్మీయ భరోసా ఇవ్వాలి
- తెలంగాణలో అన్ని హామీలు అమలు చేశామని.. ఢిల్లీకి వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి గొప్పలు చెబుతున్నాడు

హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో జనవరి 26 నుంచి కొత్తగా పలు సంక్షేమ పథకాలు ప్రారంభిస్తామని చెబుతున్న ప్రభుత్వ తీరు చూస్తే పేదలకు సంక్షేమ పథకాలు ఎలా అందించాలనే దాని కంటే కోతలు ఎలా పెట్టాలనే చూస్తున్నట్లుందని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అందరికి పరమాన్నం అని చెప్పి, అధికారంలోకి రాగానే పంగ నామాలు - మిగతా3లో

త్వరలోనే రాష్ట్రానికి కొత్త అధ్యక్షుడు

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఆరెస్సెస్ నేపథ్యం ఉండాలనే నిబంధన లేదు: కిషన్ రెడ్డి
- మండల కమిటీల్లో సగం అధ్యక్ష బాధ్యతలు బీసీలకే ఇచ్చామని వెల్లడి
- ఉచితాలు వద్దని బీజేపీ ఎప్పుడూ చెప్పలేదని వ్యాఖ్య
- ఇది కొత్తదేం కాదు... ఆ చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అని పేరు పెట్టింది
- చెరువుల ఆక్రమణను అరికట్టే చట్టం గతంలోనూ ఉందన్న కిషన్ రెడ్డి

హైదరాబాద్

వారం రోజుల తర్వాత తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిని ఎన్నుకుంటారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడికి ఆరెస్సెస్ నేపథ్యం ఉండాలనే నిబంధన లేదని చెప్పారు. హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకుంటామని కిషన్ రెడ్డి చెప్పారు. బూత్ కమిటీలు, మండల కమిటీలు, కొత్త సభ్యత్వాలు పూర్తయ్యాయని తెలిపారు. - మిగతా3లో



వినీలాకాశంలో ఆవిష్కృతమవనున్న

అద్భుత దృశ్యం!

- ఈ నెల 22 నుంచి ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు!
- గ్రహాలు ఒకేవరుసలో చాలా అరుదుగా కనిపిస్తాయి
- ఈ దృగ్విషయాన్ని ప్లానెటరీ అలైన్‌మెంట్, పరేడ్ ఆఫ్ ప్లానెట్స్‌గా పిలుస్తుంటారు
- వాస్తవానికి గ్రహాలకు మధ్య భారీగానే దూరం ఉంటాయి

రాష్ట్రంలో కొత్త డిపోలు

- ప్రస్తుతమున్న 97 డిపోలు బస్ స్టేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు
- మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగింది
- అందుకు అనుగుణంగా కొత్త బస్ స్టేషన్ల నిర్మాణంతో పాటు ఉన్నవాటిని విస్తరిస్తాం
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్

రాష్ట్రంలో కొత్త డిపోల ఏర్పాటుతో పాటు ప్రస్తుతమున్న 97 డిపోలు - బస్ స్టేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్ బస్ భవన్‌లో శనివారం ఆర్టీసీ బోర్డు సమావేశమైంది. కొత్త డిపోలు, బస్ స్టేషన్ లకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంది. మహాలక్ష్మి పథకం వల్ల ఆర్టీసీ బస్సుల్లో రద్దీ పెరిగిందని.. అందుకు అనుగుణంగా కొత్త బస్ స్టేషన్ల నిర్మాణంతో పాటు ఉన్నవాటిని విస్తరిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలకు రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఒకవైపు కొత్త బస్సులను కొనుగోలు చేస్తూనే.. మౌలిక - మిగతా3లో

కేజ్రీవాల్‌పై దాడి భగ్గుమన్న ఆప్

- బీజేపీ-ఆమ్ ఆద్మీ పార్టీల మాటల యుద్ధం
- ఎన్నికల ప్రచారం సమయంలో రాళ్ల దాడి
- ఓటమి భయంతో బీజేపీ తమ ప్రచారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తోందన్న ఆమ్ ఆద్మీ
- కేజ్రీవాల్ కాన్వాయ్ ఇద్దరు వ్యక్తులను ఢీకొట్టిందన్న బీజేపీ

ఉల్లి ధరలకు రెక్కలు

- కోయకుండానే కన్నీళ్లు వస్తున్నాయి..
- నిన్న, మొన్నటి దాకా రూ.70 ఉన్న కేజీ ధర కిలో రూ.100

రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి: కలెక్టర్ నారాయణ రెడ్డి

రంగారెడ్డి జిల్లా:18(తెలంగాణగీతం) జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధ్యక్షతన జిల్లా స్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ సైబరాబాద్ ట్రాఫిక్ కమీషనర్,రాచకొండ ట్రాఫిక్ కమీషనర్, రోడ్స్ అండ్ బిల్డింగ్ అధికారుల తో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు - 2025, రోడ్డు సేఫ్టీ సంబంధించిన వివిధ విషయాలపై సమీక్షించారు.ఆయా శాఖల ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యల గురించి రాచకొండ, సైబరాబాద్ ట్రాఫిక్ కమీషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు%-%2025 ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో మోటారు వాహనాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి అధికమవుతున్నాయి. ఈ నవనాగరిక, ఆధునిక, వేగవంతమైన సమాజము, కంప్యూటర్ యుగములో ప్రతి వ్యక్తికి మోటార్ వాహనము అవసరం తప్పనిసరి అయినదని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితిని గమనించినట్లయితే ప్రతి ఒక్క కుటుంబం కనీసం రెండు వాహనములకు తక్కువగా కలిగి ఉండుట లేదన్నారు. ఈ రద్దీకి తగినంతగా మనము రహదారులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. నేటి వేగవంతమైన పోటీతత్వ సమాజంలో, మానవ తప్పిదం వలన, సరిపడినన్ని రహదారులు ఉన్నప్పటికి, మోటారు వాహనములను సరియైన కండిషన్లో ఉండకపోవడం వలన, అతివేగముగా వాహనములను నడుపుట వలన వాహన డ్రైవర్ల నిర్లక్ష్య వైఖరి వలన రహదారిపై ఇతర వాహనదారుల బాధ్యతా రహిత ప్రవర్తన, రహదారి నియమాలను, ట్రాఫిక్ సిగ్నల్స్ ను సరిగా పాటించకపోవుట, అవగాహన లోపము, రోడ్డు ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయన్నారు. జిల్లాలో ప్రతి రోజు ఇలాంటి మరణ వార్తలు దిన పత్రికలలో చూస్తున్నామన్నారు. రహదారి ప్రమాదాల వలన అనేక మంది ప్రజలు మరణిస్తున్నారని, క్షతగాత్రులవుతున్నారని ఎంతో ఆస్తినష్టం జరుగుచున్నదని అన్నారు. మరణాలు జరిగేవి చూసుకుంటే ఎక్కువ శాతం మరణాలు రహదారి ప్రమాదాలే కారణము అవుతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల జిల్లాలో అనేక విధాలుగా ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ఈ రోడ్డు ప్రమాదాల వల్ల ఎందరో చనిపోవడం జరుగుతుందని అన్నారు. ఈ రహదారి ప్రమాదాల బారినపడిన వారిపై ఆధారపడిన కుటుంబాలు ఏ ఆధారము లేక రోడ్డుపై అనాధలైపోవుచున్నారు. క్యాన్సర్, ఎయిడ్స్, ఇతర ప్రాణాంతక వ్యాధుల కంటే ఎక్కువగా రహదారి ప్రమాదాలలోనే ప్రాణనష్టం జరుగుచున్నదన్నారు. ప్రపంచంలో నానాటికి సంఖ్య పెరుగుట వలన మరియు శీఘ్రగతిని పారిశ్రామికీకరణ జరుగుతుండడం వలన, వాహనముల సంఖ్య విపరీతముగా పెరుగుట వలన రహదారులపై రద్దీ అధికముగా ఏర్పడుట వలన పూర్తిగా ప్రమాదాలు సంభవించకుండ చూడటం అసాధ్యం అని అన్నారు. అధికారులుగా మనం కలిసి విధులు నిర్వహిస్తు, అవగాహన కార్యక్రమాలు చేపడితే ప్రమాదాలను చాలా వరకు తగ్గించవచ్చు అని అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల బాగంగా జనవరి 1, 2025 నుండి జనవరి 31, 2025 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లలో విద్యార్థులతో ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం అనే నినాదంతో "అమూల్యమైన ప్రజల ప్రాణాలను కాపాడి, ప్రమాద రహిత జిల్లా కొరకు అందరం కలిసి శ్రమిద్దాం" అని తెలిపారు. ప్రతి మండలంలో కమిటీలను ఏర్పాటు చేసి ప్రమాదం జరిగిన వెంటనే ప్రమాద స్థలానికి కమీటీలు చేరుకోని ప్రమాదానికి కారణమైన వివరాలను సేకరించి ప్రత్యమ్నాయ చర్యల కోసం పై అధికారులు తెలిపే విధంగా చూడాలన్నారు సామాజిక బాధ్యతగా వాహనం నడిపేవారందరూ రహదారి భద్రతా నియమాలను సక్రమంగా పాటించాలన్నారు. వాహనాల యజమానులు, డ్రైవర్లు, విద్యార్థులు,ఉద్యోగస్తులు ప్రజానీకము రహదారి భద్రతా నియమాలను పాటిస్తూ ప్రమాదాలను నివారించడానికి కృషి చేయాలన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, డిఆర్ఓ సంగీత, సంబంధిత అధికారులతో కలిసి జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు - 2025 పోస్టర్, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సంగీత, జడ్పి సిఇఓ కృష్ణ రెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, ట్రాఫిక్ అధికారులు, ఆర్టీసి ఆర్ ఎమ్, రోడ్స్ అండ్ బిల్డింగ్ అధికారులు, తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బీర్ల దానతో పశువులకు ప్రమాదం

- బీర్ల కూర్థిమత్తుతో ఎక్కువ పాలు ఉత్పత్తి
- బీర్లు తయారు చేయగా మిగిలిన వ్యర్థాల లిక్విడే బీర్ల దాన
- విషం పాలు తాగి ఆనారోగ్యల పాలవుతున్న చిన్నారులు
- ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీర్ల దానను సిజ్ చేసిన పోలీసులు
- గుట్టు చప్పుడు కాకుండా వ్యసాయ బావుల వద్దకి బీర్ల దాన వ్యాపారులు

ఇబ్రహీంపట్నం18.(తెలంగాణ గీతం)) అధిక పాల దిగుబడి కోసం గేదెలు, ఆవులకు మోతాదుకు మించి బీర్ల దాణా (బీర్ తయారు చేయగా మిగిలిన వ్యర్థాల లిక్విడ్) తాగిస్తున్నారు. ఇలా చేయడం వలన ప్రత్యక్షంగా పశువుల ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతో పాటు.. పరోక్షంగా పాలు తాగిన చిన్నారుల అనారోగ్యానికి కారణమవుతున్నారు. సాధారణంగా పాలిచ్చే గేదెలు, ఆవులకు రైతులు అధిక పాల దిగుబడి కోసం కడుపునిండా పచ్చిగడ్డి, ఎండుగడ్డి, పల్లిపట్టి, బెల్లంపట్టి, కుసుమ నూనె తీయగా మిగిలిన కిల్లి, తవుడు, కందిపొట్టు, మొక్కజొన్నతో తయారు చేసిన సంప్రదాయ దాణా వాడుతుంటారు. వీటిలో పోషక విలువలు పుష్కలంగా ఉంటాయి. అయితే బహిరంగ మార్కెట్లో ఈ దాణా ధరలు రెట్టింపవడంతో వ్యయ భారాన్ని తగ్గించుకునేందుకు కొంతమంది పక్కదారిపట్టారు.

ధర తక్కువ

బీర్ తయారీ కంపెనీలు ట్యాంకర్ల ద్వారా రహస్యంగా సరఫరా చేస్తున్న బీర్‌దాణాను డ్రమ్ముకు రూ.900 నుంచి రూ.1,000 చొప్పున కొనుగోలు చేసి పశువులకు అందిస్తున్నారు. సంప్రదాయదాణాలో ఐదు శాతానికి మించి బీర్‌దాణా వాడకూడదు. కానీ తక్కువ ధర.. 20-30 శాతం పాలు ఎక్కువగా ఇస్తుండడంతో రైతులు ఒక్కో పశువుకు రోజుకు సగటున నాలుగు నుంచి ఐదు కిలోల చొప్పున వాడుతున్నారు. పశువుల ఆరోగ్యానికి ఇది హానికరమని వైద్యులు హెచ్చరించినా పెడ చెవిన పెడుతున్నారు. ఫలితంగా పశువుల జీవితకాలం పదిహేనేళ్ల నుంచి పదేళ్లకు పడిపోతోంది. ఎనిమిది నుంచి పది ఈతలు ఈనాల్సిన గేదెలు నాలుగైదు ఈతలకే పరిమితమవుతు న్నాయి. ఆరోగ్యపరిస్థితి క్షీణించి, త్వరగా మృత్యువాత పడుతున్నాయి.పశువుల పాకలోని డ్రమ్ముల్లో బీర్ లిక్విడ్ డిమాండ్ ఎక్కువ కావడంతో..

పశువైద్యశాఖ అధికారుల అంచనా ప్రకారం జిల్లా లో 1,88,182 పశువులు ఉండగా, వీటిలో 1,22, 587 గేదెజాతివి ఉన్నాయి. విజయ, మదర్ డెయి రీలు 8,570 మంది రైతుల నుంచి పాలు సేకరిస్తున్నాయి. గ్రేటర్ వాసులకు రోజుకు కనీసం 25-30 లక్షల లీటర్ల పాలు అవసరమవుతుండగా, ప్రస్తుతం జిల్లాలో 2.50 లక్షల లీటర్లకు మించి సరఫరా కావడం లేదు. బహిరంగ మార్కెట్లో లీటర్ పాలను రూ.70 నుంచి రూ.100 వరకు విక్రయిస్తున్నారు. దిగుబడికి, డిమాండ్‌కు మధ్య భారీ వ్యత్యాసం ఉండడంతో రైతులు పశువుల నుంచి అధిక దిగుబడి సాధించేందుకు బీర్‌దాణాను వాడుతున్నారు.

ఇప్పటి వరకు జిల్లాలో 4,144 పాడిపశువులను 75 శాతం నుంచి 50 శాతం సబ్సిడీపై రైతులకు అందజేశారు. పశు గ్రాస సాగు కోసం ఈ ఏడాది ఇప్పటి వరకు 140.2 మెట్రిక్ టన్నుల విత్తనాలు సరఫరా చేశారు. సొంతంగా పొలం ఉన్న వారు గడ్డినిసాగు చేసినప్పటికీ.. పొలం లేనివారు పశువులకు ఆహారంగా బీర్ల దాణాను వినియోగిస్తున్నారు. ఆరోగ్య సమస్యలు తలెత్తి ప్రభుత్వం సరఫరా చేసిన పశువుల్లో ఇప్పటికే 417 చనిపోవడం గమనార్హం.

ఆరోగ్య సమస్యలు వస్తాయి పశువైద్యులు ఇబ్రహీంపట్నం సాధారణంగా మక్క, తవుడు, వేరుశశగ చెక్క, కందిపొట్టుతో తయారు చేసిన దాణాను పశువులకు వాడుతుంటారు. కిలో రూ.25 నుంచి రూ.30 వరకు ఖర్చవుతుంది. బీరా దాణాకు లీటర్కు రూ.పదిలోపే దొరుకుతోంది. ఇందులో ఆల్కాహాల్ శాతం ఎక్కువగా ఉండడంతో పశువులు ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. పాలల్లో ఎసిడిటీ లెవల్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తాగిన పిల్లలకు జీర్ణకోశ సంబంధ సమస్యలు తలెత్తే ప్రమాదముంది.

నేను ఒంటరిగా వస్తా - నువ్వు ఎంతమందినైనా తెచ్చుకో : మంచు మనోజ్

రంగారెడ్డి జిల్లా18.(తెలంగాణ గీతం) మంచు కుటుంబంలో ఆగని గొడవలు - వైరల్?గా మారిన మనోజ్ తాజా ట్వీట్ - కూర్చొని మాట్లాడుకుందాం అంటూ ట్వీట్ చేసిన నటుడు - రంగారెడ్డి కలెక్టర్?ను కలిసిన మనోజ్

మంచు ఫ్యామిలీలో వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఆన్‌లైన్‌లో ఎప్పుడూ ఎంతో యాక్టివ్‌గా ఉండే మంచు మనోజ్ తాజాగా ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. ఇప్పుడు ఆ పోస్ట్ కాస్త వైరల్‌గా మారింది. "కూర్చొని మాట్లాడుకుందాం అని అందులో పేర్కొన్నారు. నాన్న, ఇంట్లోని మహిళలు, ఉద్యోగులు, మిగిలిన వాళ్లను పక్కనపెట్టి మనమే చర్చించుకుందాం. ఏం అంటావు? నేను ఒంటరిగానే వస్తానని మాటిస్తున్నా. నీకు నచ్చిన వాళ్లను నువ్వు తీసుకురావచ్చు లేదా మనం ఆరోగ్యకరమైన డిబేట్ పెట్టుకుందాం. నీ కరెంటు తీగ" అంటూ ఆ పోస్టులో మంచు మనోజ్ రాసుకొచ్చారు. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ పోస్టులో మంచు మనోజ్ ఎవరిని ఉద్దేశించి పెట్టారో మాత్రం ఎక్కడా చెప్పలేదు. మరోవైపు మంచు కుటుంబంలో వివాదాల వేళ మనోజ్ పెట్టిన పోస్ట్ గురించి అందరూ మాట్లాడుకుంటున్నారు.

"ఇంట్లోకి నేను రానివ్వలేదని అనడం అసలు అది చెప్పడానికే హాస్యాస్పదంగా ఉంది. నేను ఎందుకు రానియ్యకుండా ఉంటాను. మీరందరు హ్యాప్పీగా రండి. ఇవన్నీ తప్పుడు ఆరోపణలే. స్టూడెంట్స్ కోసం నిలబడినందుకు ఇవన్నీ చేస్తున్నారు. నా పోరాటం ఎవరి మీద కాదండి. నా పోరాటం అంతా న్యాయం కోసమే. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారు నిర్ణయించిన దాని ప్రకారమే మేము నడుచుకుంటాం" -మంచు మనోజ్, సినీ నటుడు

ఆ తరువాత రంగారెడ్డి కలెక్టర్‌ను నటుడు మంచు మనోజ్ కలిశారు. ఇటీవల చోటు చేసుకున్న పలు విషయాల గురించి కలెక్టర్‌తో చర్చించారు. తన ఆస్తుల్లో ఉంటున్న వారిని ఖాళీ చేయించాలని కోరుతూ మోహన్‌బాబు కొన్ని రోజుల క్రితం జిల్లా మేజిస్ట్రేట్‌ను ఆశ్రయించారు. జల్‌పల్లిలోని తన నివాసాన్ని కొందరు ఆక్రమించుకున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. తాను కొంతకాలంగా తిరుపతిలోనే ఉంటున్నానని తెలిపారు. అనంతరం ఆ నివాసంలో ఉంటున్న మనోజ్‌కు కలెక్టర్ నోటీసులు పంపించారు. ఈ క్రమంలోనే వివరణ ఇచ్చేందుకు మనోజ్ తాజాగా కలెక్టర్‌ను కలిసినట్లు తెలుస్తోంది.ఇంటర్వ్యూలో మంచు విష్ణుకు ప్రశ్న : మరోవైపు కుటుంబ వివాదంపై మంచు విష్ణుకు ఓ ఇంటర్వ్యూలో ప్రశ్న ఎదురైంది. మంచు మనోజ్ పోరాటం దేనికోసం చేస్తున్నారని ప్రశ్న అడిగారు. దానికి విష్ణు స్పందిస్తూ 'నేను కన్నప్ప ప్రచారం కోసం ఈ ఇంటర్వ్యూకు వచ్చాను. దాని గురించి మాత్రమే అడగండి. ఆ వివాదం గురించి నేను మాట్లాడదలుచుకోలేదు' అని అన్నారు. అయినా మనం చేసే చర్యలే మన వైఖరికి అద్దం పడతాయని చెప్పారు. జనరేటర్‌లో పంచదార, ఉప్పు పోస్తే అవి ఫిల్టర్ ప్రాసెసింగ్‌లోనే ఆగిపోతాయి తప్పితే, జనరేటర్ పేలదని సమాధానం ఇచ్చారు.

మా దుకాణాలను కూల్చవద్దని ఆత్మహత్యాయత్నం

ఇబ్రహీంపట్నం18(తెలంగాణగీతం) : తమ దుకాణాలు తొలగించ వద్దని ఇద్దరు వ్యక్తులు పెట్రోల్ పోసుకొని ఆత్మ హత్యాయత్నానికి యత్నించిన సంఘటన ఇబ్ర హీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో జరిగింది. నోముల గ్రామానికి చెందిన దండేటికార్ రవి అతని తమ్ముడు సత్యనారాయణ జాజోంబావి గ్రామానికి చెందిన గునకుల స్వామి దగ్గర 2004 లో 102 గజాల స్థలన్ని కొనుగోలు చేశారు. గతంలో ఈ స్థలంలో బిల్డింగ్ మెట్లు ఉండివి దాని ప్లేస్ లో 2016 రేకుల షెడ్ వేసుకొని షాప్ పెట్టుకున్నారు కొంతమంది ఓర్వలేక ఈ స్థలం ప్రభుత్వానికి సంబంధించి నది అని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ లో ఫిర్యాదు చేశారు. దానిలో భాగంగా మున్సిపా లిటీ వారు నోటీసులు జారీ చేసి శనివారం రోజు మున్సిపాలిటీ అధికారులు జేసీబీ తోఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న అన్నదమ్ములు కూల్చివేయడానికి వెళ్లగా అన్నదమ్ములు దండే టీకార్ రవి. సత్యనారాయణ అడ్డుకున్నారు. దీంతో అక్కడ తీవ్ర వాగ్వదం జరగడంతో మన స్థాపానికి గురైన వాళ్ళు వెంట తెచ్చుకున్న పెట్రోల్ ను పోసుకోవడంతో అక్కడ ఉన్నవాళ్లు అపారు.

ఉల్లి ధరలకు రెక్కలు..

హొసూరు(బెంగళూరు): ఉల్లి ధరలు పరుగులు పెడుతున్నాయి. స్థానికంగా పండించే చిన్న రకం ఉల్లి ధర అమాంతం పెరిగింది. నిన్న, మొన్నటి దాకా రూ.70 ఉన్న కేజీ ధర కిలో రూ.100 పలికింది. కృష్ణగిరి జిల్లాతోపాటు పొరుగున సరిహద్దు ప్రాంతాల్లో ఉల్లి సాగు తగ్గడం కూడా కారణమని వ్యాపారులు పేర్కొంటున్నారు. హొసూరు పరిసర ప్రాంతాల్లో విస్తారంగా చిన్న ఉల్లిపాయ సాగు చేస్తుంటారు. అదేవిధంగా రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న అత్తిబెలె, ఆనేకల్ ప్రాంతాల్లో కూడా సాగు చేస్తుంటారు. ఇక్కడి పంటలు స్థానికంతోపాటు విదేశీ మార్కెట్‌లకు కూడా ఎగుమతి అవుతుంటాయి. ప్రస్తుతం ఈ ప్రాంతంలో దిగుబడి తగ్గడంతో సరిహద్దుల్లో పండించిన చిన్న ఉల్లిపాయలకు డిమాండ్ పెరిగింది

'నన్ను తప్పుగా ఇరికించారు, ఐపీఎస్ ప్రమేయం ఉంది'.. కోర్టుకు చెప్పిన సంజయ్ రాయ్

కోల్‌కతా: దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం కేసులో తనను తప్పుగా ఇరికించారని నిందితుడు సంజయ్ రాయ్ కోర్టుకు తెలిపాడు. ఈ నేరం తాను చేయలేదని చెప్పాడు. ఈ నేరానికి పాల్పడిన వారిలో ఒక పోలీస్ అధికారి కూడా ఉన్నట్లు కోర్టుకు వెల్లడించాడు. శనివారం సీల్దాలోని సీబీఐ కోర్టు ఈ కేసుపై తీర్పు ఇచ్చింది. పోలీస్ వాలంటీర్ అయిన నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా నిర్ధారించింది. కోర్టులో ప్రవేశపెట్టిన నిందితుడిని ఉద్దేశించి 'నీకు శిక్ష పడాలి' అని న్యాయమూర్తి అన్నారు. కాగా, తాను ఈ నేరానికి పాల్పడలేదని నిందితుడు సంజయ్ రాయ్ కోర్టుకు తెలిపాడు. నేరానికి పాల్పడిన వారిని విచారించలేదని ఆరోపించాడు. 'నన్ను తప్పుగా ఇరికించారు. నేను ఈ నేరం చేయలేదు. హత్యాచారం చేసిన వారిని వదిలివేస్తున్నారు. ఇందులో ఒక ఐపీఎస్ కూడా ఉన్నారు' అని కోర్టుకు చెప్పాడు. మరోవైపు సీసీటీవీ ఫుటేజ్, సీబీఐ సాక్ష్యాల ఆధారంగా ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌ను దోషిగా సీల్దా కోర్టు నిర్ధారించింది. సోమవారం శిక్షలు ఖరారు చేస్తామని ప్రకటించింది. అయితే ఆ రోజు కేసు విచారణ సందర్భంగా మాట్లాడేందుకు నిందితుడికి అనుమతిస్తామని న్యాయమూర్తి తెలిపారు. కాగా, సంజయ్ రాయ్‌పై నమోదైన కేసుల సెక్షన్లు, మోపిన అభియోగాలు, సీబీఐ వాదనల మేరకు దోషిగా తేలిన అతడికి సీబీఐ కోర్టు మరణ శిక్ష విధించే అవకాశమున్నట్లు తెలుస్తున్నది.

ఢిల్లీ ప్రజలు అమాయకులు కాదు..

రేవంత్ అబద్ధాలను నమ్మరు

-మొదటిపేజీ తరువాయి

పెడుతున్నడని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీల్లో మొదటి హామీ మహాలక్ష్మి అమలు కాలేదని.. చివరి హామీ చేయూతకు దిక్కు లేదని హరీశ్‌రావు విమర్శించారు. మధ్యలో ఉన్న అన్ని హామీలదీ దాదాపు అదే పరిస్థితి అని.. అన్నింట్లో కోతల విధింపే అని అన్నారు. దేవుళ్ల మీద ఒట్లు పెట్టి మోసం చేసింది చాలదన్నట్లుగా.. జనవరి 26 రాజ్యాంగం అమలు లోకి వచ్చిన రోజున ప్రారంభించే కార్యక్రమాల్లోనూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇది చాలా దుర్మార్గమని మండిపడ్డారు. ప్రజలు తీవ్ర ఆగ్రహ ఆవేశాలతో ఉన్నారని అన్నారు. పాపం రేవంత్ రెడ్డిది అయితే.. శాపం అధికారులకా అని ప్రశ్నించారు.

రేషన్ కార్డుల విషయంలో రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాస్తున్నామని హరీశ్‌రావు తెలిపారు. రేషన్ కార్డుల ఎంపిక గ్రామాల్లోనే జరగాలని డిమాండ్ చేశారు. కులగణన సర్వేకు రేషన్ కార్డులకు ఎందుకు ముడిపెట్టారని ప్రశ్నించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు ఇవ్వరా అని నిలదీశారు. కుల గణన సర్వేను బేస్ చేసుకొని, ఆ లిస్టును మాత్రమే ప్రింట్ తీసి గ్రామాలకు పంపించారని అన్నారు. ఆన్ లైన్‌లో మీ సేవలో కొన్ని లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారని గుర్తుచేశారు. ప్రజా పాలన సమయంలోనూ దరఖాస్తులు చేశారని తెలిపారు. ఆ దరఖాస్తులు అన్నింటినీ చెత్తబుట్టలో వేశారని అన్నారు. ప్రజాపాలనలో 11లక్షల దరఖాస్తులు వస్తే ఎందుకు పరిశీలించడం లేదని ప్రశ్నించారు. మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను ఎందుకు పరిశీలించడం లేదని నిలదీశారు. కుల గణన సర్వే చేసేటప్పుడు ఇది ఆప్షనల్ మాత్రమే.. బలవంతం లేదని.. ఇష్టం ఉన్న వారు మాత్రమే పాల్గొనవచ్చని చెప్పారు కదా అని ప్రశ్నించారు. ఇప్పుడు మాత్రం దాన్ని బేస్ చేసుకొని అర్హులకు రేషన్ కార్డులు రాకుండా కోతలు పెడుతున్నరని మండిపడ్డారు..

తన సిద్దిపేట నియోజకవర్గం నంగునూరులో, గట్ల మల్యాల గ్రామంలో 110 మంది ప్రజాపాలనలో దరఖాస్తు పెట్టారని.. లిస్టులో 40 మంది పేరు మాత్రమే ఉన్నాయని హరీశ్‌రావు తెలిపారు. అధికారులను అడిగితే హైదరాబాద్ నుంచి పేర్లు వచ్చాయి. మాకేం తెల్వదని అంటున్నారని పేర్కొన్నారు. ఈవిషయంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఆందోళనలో ఉన్నరని అన్నారు. రేషన్ కార్డుల విషయంలో తమపై ప్రభుత్వం బురద జల్లే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 6,47,479 రేషన్ కార్డులను ఇచ్చామని తెలిపారు. 20,69,033 మంది లబ్దిదారులు అదనంగా రేషన్ ఇచ్చినమని చెప్పారు. నిరుపేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలని కేసీఆర్ మానవతా దృక్పథంతో ఆలోచించి.. ఆదాయ పరిమితిని సడలించారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆదాయ పరిమితి గ్రామీణంలో 60వేలు, పట్టణంలో 75వేలు ఉంటే, దాన్ని గ్రామీణంలో లక్షా 50వేలు, పట్టణంలో 2.50 లక్షలకు పెంచారని చెప్పారు. అంగన్ వాడీలు, ఆశాలు, ప్రైవేటు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు, పేద వర్గాలకు లాభం జరగాలని నిర్ణయం తీసుకున్నరని పేర్కొన్నారు. ఎక్కువ మందికి ఇవ్వాలనే ఆలోచన మాది.. ఎక్కువ మందికి కోత పెట్టే ఆలోచన మీది అని విమర్శించారు.

గడిచిన పదేళ్లలో ద్రవ్యోల్బణం ప్రతి సంవత్సరానికి సగటున 5.42 శాతం ఉందని.. పదేండ్లకు గాను సుమారు 69.60 శాతం ద్రవ్యోల్బణం రికార్డు అయినట్లుగా %ిజాఅఱ ఱ జౌతీశ్రీ‌ు దీఱఅ%ి స్పష్టం చేసిందని హరీశ్‌రావు తెలిపారు. దీని ప్రకారం, 1.7 రెట్లు ధరలు పెరుగుదల నమోదైందని

చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50వేల ఆదాయ పరిమితిని, ద్రవ్యోల్బణం ప్రకారం గుణిస్తే 2.55లక్షలు అని తేలుతుంది. అంటే ఆనాటి లక్షా 50వేలు, ఈ నాటి 2.55లక్షలతో సమానమని వివరించారు. అదే విధంగా పట్టణ ప్రాంత 2 లక్షల ఆదాయ పరిమితిని, ద్రవ్యోల్బణం ప్రకారం గుణిస్తే 3.40లక్షలు అని తేలుతుంది. అంటే ఆనాటి లక్షల ఆదాయం, నేటి 3.40లక్షలకు సమానమని తెలిపారు. పెరిగిన ద్రవ్యోల్బణాన్ని అనుసరించి రేషన్ కార్డుల కోసం కుటుంబ ఆదాయ పరిమితిని గ్రామీణ ప్రాంతాల్లో 2.55లక్షలుగా, పట్టణ ప్రాంతాల్లో 3.40లక్షలుగా సవరించి పెంచాలని, తద్వారా పేదలందరికీ లబ్ది చేకూరే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అభయహస్తం మేనిఫెస్టోలో రేషన్ కార్డులపై సన్నబియ్యం సరఫరా చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి 400 రోజులు గడుస్తున్నా అతీగతీ లేదని హరీశ్‌రావు విమర్శించారు. మేనిఫెస్టోలో మేము పెట్టక పోయినప్పటికీ రేషన్ కార్డు ద్వారా కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి ఇచ్చే బియ్యాన్ని 4కేజీల నుంచి 6కేజీలకు పెంచామని తెలిపారు. కుటుంబానికి 20కేజీల ఉన్న పరిమితిని ఎత్తివేసి, ఎంతమంది ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి 6 కేజీలు ఇచ్చామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పెట్టకపోయినా తెలంగాణ ఏర్పడిన ఆరు నెలల్లోనే 1.1.2015 నుంచి మధ్యాహ్న భోజనం, గురుకులాలు, హాస్టళ్లకు సన్న బియ్యం సరఫరా చేశామన్నారు. ప్రతి ఏటా రెండు లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా చేసి, సన్న బియ్యంతో విద్యార్థులకు అన్నం పెట్టామన్నారు. పది సంవత్సరాల క్రితం ఉన్న నిబంధనలలో ఎలాంటి మార్పులు చేయకుండా, అవే నిబంధనలతో కొనసాగించడం వల్ల ఎన్నో కుటుంబాలు రేషన్ కార్డు అర్హత కోల్పోతున్నాయని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదాహరణకు 2014లో అంగన్ వాడీల వేతనం రూ.4200 ఉండేది. కేసీఆర్ ప్రభుత్వం మూడు దఫాలుగా పెంచి వారి వేతనాన్ని రూ. 13,650కి చేర్చిందని అన్నారు. 2014లో వీరి వార్షికాదాయం 50,400 ఉండగా, పెరిగిన వేతనం ప్రకారం ఇప్పుడు వారి వార్షికాదాయం రూ. 1,63,800. రేషన్ కార్డుల జారీలో 2014 నిబంధనలను అనుసరిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రతీ అంగన్ వాడీకి రేషన్ కార్డులు రానట్లే అని వివరించారు. అదే విధంగా ఆశాలు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, చిరు ఉద్యోగులకు మీ ప్రభుత్వ అశాస్త్రీయ నిబంధనల వల్ల రేషన్ కార్డులు రాని దుస్థితి నెలకొందని అన్నారు. పేదలను రేషన్ కార్డులకు దూరం చేసే కుట్ర కాంగ్రెస్ చేస్తున్నదని హరీశ్‌రావు మండిపడ్డారు. పెరిగిన ధరలకు అనుగుణంగా అర్హత పరిమితిని పెంచి పేదలకు లాభం చేయాలని డిమాండ్ చేశారు. 28వ తేదీ నుంచి గ్రామ సభల్లో రేషన్ కార్డుల గురించి ప్రశ్నించాలని.. ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. అర్హులకు రేషన్ కార్డులు వచ్చే దాకా బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. మళ్లీ దరఖాస్తులు పెట్టాలని అంటున్నారని.. ఏడాది కిందట పెట్టిన దరఖాస్తుల పరిస్థితి ఏంటని నిలదీశారు. షరతులు లేకుండా మీ సేవ, ప్రజాపాలన, కుటుంబ సర్వే దరఖాస్తులను పరిగణనలోకి తీసుకుని అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఎకరంలోపు భూమి ఉన్నవారికి కూడా ఆత్మీయ భరోసా ఇవ్వాలి..

వ్యవసాయ కూలీలకు భరోసా ఇచ్చే విషయంలో ప్రభుత్వం కోతలు విధించడం దుర్మార్గమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో వ్యవసాయ కూలీలు అందరికీ ఏడాదికి 12వేలు ఇస్తాం అన్నారని గుర్తుచేశారు. ఇప్పుడేమో అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కూలీలు గ్రామాల్లో ఉంటే.. గ్రామాల్లో దరఖాస్తులే తీసుకోలేదని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీలో 52లక్షల మంది కార్డులు, 1.48కోట్ల మంది కూలీలు ఉన్నారని తెలిపారు. 20 రోజులు పని చేసే వారికే అని నిబంధనలు పెట్టి, అర్హులను 25 లక్షలకు కుదించారని ఆరోపించారు. ధరణిలో పెట్టి ఆ 25లక్షల్లో గుంట భూమి ఉన్నా ఇచ్చేది లేదని అర్హుల సంఖ్యను ఆరు లక్షలకు కుదించారని తెలిపారు. కోటి మంది వ్యవసాయ కూలీలు ఉంటే, ఆరు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామంటున్నారని.. ఇదేం న్యాయమని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలను నిర్ణయించాల్సింది గ్రామాల్లో అని తెలిపారు. ఎవరు కూలీకి పోతున్నారో.. ఎవరు పోవట్లేదో గ్రామాల్లో అడగాలని.. అంతేగానీ కంప్యూటర్ డేటా ఆధారంగా కోతలు విధించడం దుర్మార్గమని మండిపడ్డారు. 94 శాతం మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎగ్గొట్టి, ఆరు శాతం మందికి ఇస్తామంటే.. అది ఎగ్గొట్టడమే కదా అని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలకు భరోసా ఇవ్వడానికి ఈజీఎస్ నిబంధన ఎందుకు అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల్లోనే ఎక్కువ మంది కూలీలు ఉంటారని తెలిపారు. దళిత, గిరిజన, బీసీల నోళ్లు కొట్టడానికి చేతిలో పెట్టాలని ఎట్లా వచ్చాయని మండిపడ్డారు.

అప్పు కట్టలేని రైతును ఆదిలాబాద్ జిల్లా బేల మండలం సైదాపూర్ గ్రామానికి చెందిన రైతు బ్యాంకులోనే పురుగుల మందు తాగి చనిపోయిందని హరీశ్‌రావు తెలిపారు. రుణమాఫీ అయిపోతే ఈ రైతు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారని ప్రశ్నించారు. ఈ రైతును చంపింది ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీనే అని ఆరోపించారు. రుణమాఫీ అయిపోయిందని రేవంత్ రెడ్డి అంటున్నాడని తెలిపారు. రుణమాఫీ విషయంలో రేవంత్ మోసం వల్లే రైతు చనిపోయాడని అన్నారు. రుణమాఫీ, రైతు భరోసా, పంట బోనస్ ఇలా అన్ని విషయాల్లో రైతులను రేవంత్ రెడ్డి తీవ్రంగా మోసం చేశాడని విమర్శించారు. ఇప్పుడు రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదల ఉసురు పోసుకుంటున్నాడని ధ్వజమెత్తారు. ఆత్మహత్య చేసుకున్న రైతుకు 10లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆ రైతు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికంగా ఆదుకుంటామని స్పష్టం చేశారు. సెంటు భూమి ఉన్నా కూడా కూలీలకు రైతు భరోసా ఇవ్వమని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతుందని హరీశ్‌రావు అన్నారు. మిరిచ్చే భరోసా ద్వారా వారికి రూ.750 వస్తుంది.. దాని కోసం ఏటా ఇవ్వాల్సిన రూ.12వేలు ఎగ్గొడతామంటే ఎట్లా అని ప్రశ్నించారు. ఎకరం లోపు వ్యవసాయ భూమి ఉన్నవారికి కూడా ఆత్మీయ భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

దీపాదాస్ మున్షీ తప్పిస్తారని ప్రచారం

కింది మీద పడి పదేళ్ల తర్వాత పార్టీ పవర్‌లోకి వచ్చింది. వన్ ఈయర్ పాలన కూడా కంప్లీట్ అయింది. అయినా పార్టీ పరంగా ఏదో లోటు ఉందని భావిస్తోందట హస్తం పార్టీ హైకమాండ్. పార్టీలో ప్రక్షాళన చేయాలని ఫిక్స్ అయ్యారట. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ నుంచే మార్పులు, చేర్పులు మొదలు పెడుతారని చర్చ జరుగుతోంది. త్వరలోనే టీపీసీసీ పూర్తిస్థాయి కార్యవర్గ ఏర్పాటు చేస్తారట. అంత కంటే ముందే ఏఐసీసీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షిని తప్పిస్తారన్న టాక్ వినిపిస్తోంది.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి వచ్చి ఏడాది అయిపోయింది. పీసీసీ చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్ పదవీ బాధ్యతలు చేపట్టి కూడా 4 నెలలు దాటిపోయింది. అయినా ఇప్పటివరకు పీసీసీ కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేయలేదు. గతంలో పీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డి ఉన్నప్పుడు నియమించిన పాత కార్యవర్గమే కొనసాగుతూ వస్తోంది. రాష్ట్ర కాంగ్రెస్‌కు కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రయత్నించినప్పటికీ అధిష్ఠానం నుంచి గ్రీన్‌సిగ్నల్ రాలేదట. దీంతో పార్టీ పదవులపై ఆశలు పెట్టుకున్న ఆశావహులంతా ఇంకెప్పుడు ఢిల్లీ పెద్దల నుంచి అనుమతి లభిస్తుందా అని ఆశగా ఎదురు చూస్తున్నారట.ఇటీవల ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం తర్వాత దేశవ్యాప్తంగా పార్టీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని నిర్ణయించిందట హైకమాండ్. సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడంపై దృష్టిపెట్టిన అధిష్ఠానం పెద్దలు..ముందుగా చాలా రాష్ట్రాల పార్టీ వ్యవహారాల ఇంచార్జ్‌లు, ప్రధాన కార్యదర్శులను మార్చాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలోనే తెలంగాణలో కూడా త్వరలోనే భారీ మార్పులు, చేర్పులు ఉంటాయనే సంకేతాలు ఇచ్చారట. అయితే పీసీసీ ప్రక్షాళన కంటే ముందు తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షీని మార్చాలని అధిష్ఠానం

భావిస్తున్నట్లు టాక్.దీపా దాస్ మున్షీని తప్పించాలని ఢిల్లీ పెద్దలు నిర్ణయించడానికి చాలా కారణాలు ఉన్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. చాలామంది తెలంగాణ కాంగ్రెస్ నేతలు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్‌మున్షీ వైఖరిపై అసంతృప్తితో ఉన్నారట. అధికార పార్టీకి ఇంచార్జ్‌గా ఉన్న దీపా దాస్ మున్షి వ్యవహరించే తీరు ఇది కాదన్నది మెజార్టీ నేతల అభిప్రాయంగా తెలుస్తోంది.పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేయడంలో ఆమె ఫెయిల్ అయ్యారని భావిస్తున్నారట నేతలు. ఎన్నికల సమయంలో కొంతమందికి పట్టుబట్టి టికెట్లు ఇప్పించారని, ఇప్పుడు కూడా మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో తనకు నచ్చిన కొన్ని పేర్లను తెర మీదకి తెస్తున్నారంటూ సీనియర్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి లాంటి వారు ఈ విషయాన్ని బహిరంగంగానే చెప్పేయడం పార్టీలో చర్చనీయాంశమైంది.పార్టీలో సీనియర్లను ఏ మాత్రం పట్టించుకోకుండా..దీపా దాస్ మున్షి తనకంటూ ఓ వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారని పార్టీ వర్గాలు చెప్పుకుంటున్నాయి. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డి సహా, మంత్రులు, ప్రభుత్వంలో కీలకంగా ఉన్నవారితో దీపాదాస్‌కు ఏ మాత్రం కోఆర్డినేషన్ లేదని అంటున్నారు. అందుకే ప్రభుత్వానికి, పార్టీకి మధ్య సమన్వయం లోపించిందని నేతలు వాపోతున్నారు. ఈ విషయాలన్నీ నేతలు వరుసగా అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లడంతో ఢిల్లీ పెద్దలు కూడా దీపాదాస్ తీరుపై నివేదిక తెప్పించుకున్నారని తెలుస్తోంది.అందులో భాగంగానే మొన్న గాంధీభవన్‌లో జరిగిన పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశానికి ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రత్యేకంగా హాజరయ్యారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మొత్తానికి పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షిని తప్పించి..తెలంగాణ కాంగ్రెస్‌లో ప్రక్షాళన మొదలుపెడుతామని ఢిల్లీ నుంచి సంకేతాలు వస్తున్నట్టు చెబుతున్నారు. దీంతో త్వరలోనే పీసీసీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తారని..ఆశల పల్లకిలో ఉన్నారు ఆశావహులు. అయితే దీపాదాస్ మున్షిని తప్పిస్తారా ఒకవేళ తప్పిస్తే ఇంచార్జ్‌గా రాబోయే నేత ఎవరనేది ఆసక్తిరేపుతోంది.

తెలంగాణతో కలిసి పనిచేసేందుకు సింగపూర్ ఆసక్తి

-మొదటిపేజీ తరువాయి

మంత్రి గ్రేస్ ఫు హై యిన్ సానుకూలంగా స్పందించారు. నెట్ జీరో ఫ్యూచర్ సిటీ, మూసీ రివర్, పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి నిర్వహణ తెలంగాణ ప్రణాళికలపై కలిసి పనిచేయడానికి సింగపూర్ మంత్రి ఆసక్తి చూపారు.

రౌండ్ టేబుల్ మీటింగ్..

అలాగే.. సింగపూర్ సెమీ కండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్‌తో తెలంగాణ ఐటీ ఇండస్ట్రీ మినిస్టర్ శ్రీధర్ బాబు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. తెలంగాణలో సెమీకండక్టర్ పరిశ్రమల స్థాపన అవకాశాలపై మేధోమథన చర్చ నిర్వహించారు. సెమీకండక్టర్ రంగంలో సింగపూర్ సాధించిన అభివృద్ధి, ఉత్తమ పద్ధతులు, నేర్చుకున్న పాఠాలను ఎస్ఎస్ఐఏ ప్రతినిధులు వివరించారు. ప్రపంచ పెట్టుబడిదారులకు తెలంగాణలో ఉన్న అవకాశాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టాలని సింగపూర్ పారిశ్రామికులకు ఆహ్వానం పలికారు. తెలంగాణ ఆహ్వానానికి ఎస్ఎస్ఐఏ సానుకూలంగా స్పందించింది. ఈ ఏడాది చివర్లో హైదరాబాద్‌ను సందర్శించి, అవకాశాలను ఎస్ఎస్ఐఏ బృందం పరిశీలించనుంది. సింగపూర్‌కు చెందిన దిగ్గజ సెమీ కండక్టర్ ఇండస్ట్రీల ప్రతినిధులు, ఎస్ఎస్ఐఏ చైర్మన్ అప్లైడ్ మెటీరియల్స్, ఇంక్. రీజినల్ ప్రెసిడెంట్ బ్రియాన్ టాన్, ఎస్ఎస్ఐఏ వైస్ చైర్మన్, గ్లోబల్ ఫౌండ్రీస్ సింగపూర్ సీనియర్ వీపీ టాన్ యూ కాంగ్, ఎస్ఎస్ఐఏ కార్యదర్శి ఇన్ఫినియన్ టెక్నాలజీస్ ఆసియా పసిఫిక్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రెసిడెంట్ ఎండీ సీ.ఎస్ చువా హాజరయ్యారు.

తొలిరోజు ఇలా..

కాగా.. సింగపూర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలిరోజు పర్యటన కూడా విజయవంతంగా సాగింది. సింగపూర్ విదేశాంగ మంత్రితో సీఎం భేటీ అయ్యారు. అదేవిధంగా ఐటీఈ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూషన్‌కు సహకారం కోసం ఐటీఈతో ఒప్పందాన్ని కుదుర్చుకుంది తెలంగాణ ప్రభుత్వం.

రాష్ట్రంలో కొత్త డిపోలు

-మొదటిపేజీ తరువాయి

సరిపోయేలా కల్పనపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.బోర్డు అనుమతి లభించిన నూతన డిపోలు, బస్ స్టేషన్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.రాష్ట్రంలో పలు కొత్త బస్ డిపోలు, బస్ స్టేషన్ల నిర్మాణం, బస్ స్టేషన్ల విస్తరణకు ఆర్టీసీ బోర్డు అనుమతి. పెద్దపల్లి జిల్లా, పెద్దపల్లిలో కొత్త బస్ డిపో కోసం నిర్మాణం కోసం రూ.11.70 కోట్లు కేటాయిస్తూ అనుమతులు . ములుగు జిల్లా ఏటూరునాగారంలో కొత్త బస్ డిపో నిర్మాణం కోసం రూ.6.28 కోట్లు కేటాయిస్తూ అనుమతులు . ములుగు జిల్లా ములుగు లో కొత్త బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ. 5.11 కోట్లు కేటాయిస్తూ అనుమతులు . సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో కొత్త బస్ స్టేషన్ కోసం రూ. 3.75 కోట్లు కేటాయిస్తూ అనుమతులు .ఖమ్మం జిల్లా మధిరలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ.10.00 కోట్లు కేటాయిస్తూ అనుమతులు ములుగు జిల్లా మంగపేటలో కొత్త బస్ స్టేషన్ నిర్మాణానికి రూ. 51.00 లక్షలు కేటాయిస్తూ అనుమతులు, పెద్దపల్లి జిల్లా మంథని బస్ స్టేషన్ విస్తరణ కోసం రూ.95.00 లక్షలు కేటాయిస్తూ అనుమతులు . సూర్యాపేట జిల్లా కోదాడ్ వద్ద ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రూ. 17.95 కోట్లు కేటాయిస్తూ అనుమతులు 9. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణం కోసం రాబోయే "సరస్వతి పుష్కరాల" దృష్ట్యా ఆధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి రూ. 3.95 కోట్లు కేటాయిస్తూ ఆర్టీసీ బోర్డు అనుమతులు ఇచ్చింది.

త్వరలోనే రాష్ట్రానికి కొత్త అధ్యక్షుడు

-మొదటిపేజీ తరువాయి

మండల కమిటీల్లో సగానికి పైగా బీసీలకే అధ్యక్ష బాధ్యతలను అప్పగించామని చెప్పారు. పార్టీలో మహిళలకు 33 శాతం పదవులు ఇస్తామని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రచారం చేసినంత మాత్రాన ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు పడతాయా? అని ప్రశ్నించారు. ఉచితాలు వద్దని బీజేపీ ఎప్పుడూ చెప్పలేదని... రాష్ట్ర ఆదాయ వనరులు చూసుకొని పథకాలను అమలు చేయాలని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారమే ఏపీకి నిధులను కేటాయించామని చెప్పారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు బీజేపీకి మాత్రమే ఉందని వ్యాఖ్య

చెరువుల ఆక్రమణను అరికట్టే చట్టం గతంలోనూ ఉందని, పాత చట్టానికే కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అని పేరు పెట్టిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు ఆయన హైదరాబాద్‌లో మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని స్థితిలో ఉందని విమర్శించారు. ఏడు నెలలుగా జీహెచ్ఎంసీ పరిధిలో వీధిలైట్ల నిర్వహణకు నిధులు రావడం లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం దానిని కొనసాగిస్తోందన్నారు. మెట్రో రైల్ రెండో దశకు కేంద్ర ప్రభుత్వం నుంచి సాయం అందుతోందన్నారు. ఇది తమ బాధ్యత అని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు బీజేపీకి మాత్రమే ఉందన్నారు.

ఫార్ములా ఈ కేసు..

ఏసీబీ ముందుకు ఆ కంపెనీ ప్రతినిధులు

హైదరాబాద్, జనవరి 18: ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో ఏసీబీ విచారణకు ఏస్ నెక్స్ జెన్ కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కేసులో ఇప్పటికే మాజీ మంత్రి కేటీఆర్, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిను ఏసీబీ విచారించిన విషయం తెలిసిందే. 2022 అక్టోబర్ 25న జరిగిన తొలి ఒప్పందంపై కంపెనీ ప్రతినిధులను ఏసీబీ ప్రశ్నిస్తోంది. సీజన్ 9, తర్వాత రేస్‌ల నిర్వహణ బాధ్యత నుంచి తప్పుకోవడంపై ఆరా తీస్తున్నారు. సీజన్ 9 మిగతా రెండు విడతల డబ్బులు ఎందుకు చెల్లించలేదో అని అడిగి తెలుసుకుంటున్నారు. సీజన్ 9 కోసం కేవలం ఒక దఫా రూ.30 కోట్లు మాత్రమే గ్రీన్‌కో చెల్లించింది. మిగతా రెండు విడతల డబ్బులు ఎఫ్ఈవోకు గ్రీన్‌కో ఎగ్గొట్టింది. సీజన్ 10 తో పాటు నాలుగు సీజన్‌లకు ఒప్పందం చేసుకున్నప్పటికీ ఎందుకు వెనక్కి వెళ్లిందో అని నెక్స్ జెన్ కంపెనీ ప్రతినిధులను ఏసీబీ ప్రశ్నించనుంది. అగ్రిమెంట్ ఉల్లంఘనకు ప్రధాన కారణం ఏంటో అని గ్రీన్‌కోను క్వశ్చన్ చేయనుంది. బీఆర్ఎస్ పార్టీకి ఇచ్చిన ఎలక్టొరల్ బాండ్స్ తేదీలపైనా ఏసీబీ దృష్టిసారించింది.

అన్నదానం మహా పుణ్యకార్యం

ఎల్ సి ఐ ఎఫ్ ఏరియా కోఆర్డినేటర్ జి. చెన్న కిషన్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ జనవరి 18 (తెలంగాణ గీతం) ప్రతినిధి పల్లగిరి లైన్స్ క్లబ్ మల్టిపుల్ లోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మిల్స్ అండ్ వీల్స్ కార్యక్రమాన్ని కడ్తాల్ బస్టాండ్ ఆవరణలో లయన్ సభ్యులు గంప శ్రీను మాతృమూర్తి గంప వీరమని వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన శిబిరాన్ని క్లబ్ ఎల్సి ఎఫ్ ఏరియా లీడర్ జి. చెన్న కిషన్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తో కలిసి ప్రారంభించారు. అన్నదానం మహాదానమని అన్నారు. మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమానికి సహకరిస్తున్న క్లబ్ సభ్యులకు ఆయన అభినందించారు. ఆకలితో అలమటిస్తున్న వారి కోసం ఏర్పాటు చేసే అన్నదాన కార్యక్రమాలతో మహా పుణ్యకార్యం లభిస్తుందని వారు అన్నారు. ఆకలితో అలమటిస్తున్న వారి ఆకలి తీర్చడమే లయన్స్ క్లబ్ లక్ష్యమని ఆయన అన్నారు. సొసైటీలో ఎవరైనా సరే తమ బంధువులు జన్మదిన ఉత్సవాలకు వివాహ వార్షికోత్సవాలకు వర్ధంతి కార్యక్రమాలకు మిల్స్ వెహికల్ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఆకలితో ఉన్న వారి ఆకలి తీర్చడం కోసం ఈ కార్యక్రమాన్ని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణికులకు బాటసారులకు గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 350 మందికి అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేసినట్లు లైన్స్ క్లబ్ పి ఆర్ ఓ పాష తెలిపారు. ఈ కార్యక్రమంలో నైస్ క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి, కార్యదర్శి దోనాదుల మహేష్, కోశాధికారి గుజ్జరి నరసింహ, మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బి. ఆనంద్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు జోగు వీరయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాయఖ్ అలీ, లైన్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, పిఆర్ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో క్రీడలను ప్రోత్సహించాలి : కోమటిరెడ్డి రాజా గోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపూర్ జోన్ జనవరి18 (తెలంగాణ గీతం) యాదాద్రి భువనగిరి సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో సంస్థాన్ నారాయణపూర్ ప్రీమియర్ లీగ్ 2025 (సీజన్ 4) క్రికెట్ క్రీడా పోటీల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు.. ఫైనల్ మ్యాచ్ తిలకించి గెలిచిన క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యువతకు ఫిట్నెస్ చాలా ముఖ్యమని దానికోసం ప్రతిరోజు వ్యాయామం చేయాలన్నారు. వ్యాయామం వల్ల లంగ్స్ కెపాసిటీ పెరుగుతుందని, క్రీడల వల్ల శారీరక దారిద్యంతో పాటు మానసిక ఉల్లాసం పెరుగుతుందని అన్నారు. గ్రామాలలో క్రీడలను ప్రోత్సహించాలని దానికోసం కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత మేము తీసుకుంటామని తెలిపారు. గెలిచిన పుట్టపాక క్రీడాకారులకు, పోలీస్ క్రీడాకారులకు బహుమతుల ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ స్పాన్సర్ ఉప్పల లింగ స్వామి ముంద్దగుల నర్సింహా ఆర్గనైజేషన్ ఉప్పల నాగరాజు జిల్లా నాయకులు మందుగుల బాలకృష్ణ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ వెన్రెడ్డి రాజు మాజీ ఎంపీపీ బుజ్జి

నాయక్ మండల అధ్యక్షులు కరంటోతు శ్రీను నాయక్ యూత్ అధ్యక్షులు రెడ్యానాయక్ మాజీ సర్పంచ్ దోనూరి జైపాల్ రెడ్డి జక్కిడి జంగారెడ్డి మునగాల రమణ రెడ్డి ప్రముఖ్ రెడ్డి బాలు రమేష్ తదితరులు పాల్గొన్నారు

చెత్తలారీ దగ్ధం - డ్రైవర్ సతీష్ చాకచక్యంతో పెద్ద ప్రమాదం తప్పింది

కీసర జోన్ జనవరి18 తెలంగాణ గీతం శనివారం రాత్రి సుమారు 7 గంటల సమయంలో డంపింగ్ యార్డు వెళ్తున్న టీఎస్ 08 యూహెచ్ 7936 నంబర్ గల చెత్తలారీకి షార్ట్ సర్క్యూట్ కారణంగా అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదాన్ని గమనించిన లారీ డ్రైవర్ సతీష్, చాకచక్యంతో లారీని పక్కకు నిలిపి ప్రాణాపాయాన్ని తప్పించుకున్నాడు. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. కీసర పోలీసులు అటుగా వెళ్తున్న ప్రజలను అప్రమత్తం చేస్తూ, ప్రమాద స్థలం నుంచి దూరంగా ఉండేలా అవగాహన కల్పించారు. ప్రజల భద్రతకు పూర్తి సహకారం అందించారు. ఈ ఘటనపై కీసర సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ. వెంకటయ్య స్పందించారు. "డ్రైవర్ సతీష్ అప్రమత్తతకు ప్రత్యేక అభినందనలు. ప్రాణాపాయాన్ని సమయస్ఫూర్తితో నివారించగలిగాడు," అని ప్రశంసలు వ్యక్తం చేశారు.

12వ వార్డులో పడకేసిన పారిశుద్ధ్యం

ఇబ్రహీంపట్నం18 (తెలంగాణగీతం): ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని 12వ వార్డులోని వడ్డెర బస్తిలో సరియైన నిర్వహణ లేక పారిశుధ్యం పడకేసింది. ఎటు చూసినా చెత్తా చెదారంతో కంపుకొడుతున్నాయి, చెత్త సేకరణ వాహనాలు సక్రమంగా రాకపోవడంతో రోజురోజుకు కాలనీలో చెత్త పేరుడుపోతోంది. స్వచ్ఛభారత్ కార్యక్రమం కింద కేంద్ర ప్రభుత్వం చెత్త సేకరణ వాహనాలను అందజేసింది. పారకు ధ్యనిర్వ హణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నప్పటికీ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అమలులో మాత్రం విఫలమయ్యారని కాలనీలలో పేరుకుపోయిన చెత్త చెదారం చూస్తేనే తెలుస్తుంది. 12వ వార్డులో గత ఇరువై రోజులుగా చెత్త స్వేకరణ బండి రాక ఎక్కడి చెత్త అక్కడే ఉండిపోయి దుర్వాసన వెదజల్లుతోందని కాలనీ ప్రజలు విలపిస్తున్నారు. అధికారులకు ఎన్ని సార్లు ఫోన్లు చేసిన స్పందించడం లేదంటు నిత్యావసరాల కోసం వినియోగిస్తున్న మురుగు నీరంతా రోడ్లలోకి నిల్వ ఉండటం వలన ఈగలు, దోమలు చేరి కాలనీ ప్రజల ఆనారోగ్యానికి కారణమౌతోంది. అండర్ డ్రాయినేజ్ నుంచి విడుదలైన మురుకి నీరుతో కాలనిలో సమస్యగా మారింది. సంవత్సరం నుండి 12వ వార్డులో బ్లీచింగ్ పౌడర్, దోమల మందు లాంటివి స్ప్రే చేయలేదని ప్రజలు తెలిపారు. ముఖ్యంగా మా కాలనిలోని చిన్నారులకు విషజ్వరలు వచ్చి ఆసుపత్రిలో చేరుతున్నమని, వెంటనే ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధికారులు స్పందించి12 వార్డులోని చెత్త, మురికి నీరు సమస్యను తీర్చలని కాలనీ ప్రజలు కోరుతున్నారు. బ్రిలెంట్ స్కూల్ నుండి వడ్డెర బస్తికి వచ్చే సిసి రోడ్డుపై ఏర్పడ్డ గుంతలతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, మున్సిపాలిటీ అధికారులు కనీసం గుంతలపై మోరం మట్టి పోసి చదును చేయాలని అధికారులను కాలని వాసులు కోరుతున్నారు.

లైన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

పడకల్ గ్రామంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

జనవరి 18(తెలంగాణ గీతం) ప్రతినిధి పల్లె గిరి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారి ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. లయన్ పసుల లక్ష్మారెడ్డి తో కలిసి ఎమ్మెల్యే రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గస్థాయిలో లైన్స్ క్లబ్ చేసే సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని అన్నారు. స్వచ్ఛంద సంస్థలకే లైన్స్ క్లబ్ ఆమనగల్లు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు శిబిరాలు నిర్వహించి వారికి ఉచితంగా సేవలు అందించడం గొప్ప విషయం అని అన్నారు. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి యాక్సిడెంట్ అయినవారికి రక్తం కావలసిన అవసరం ఉన్నవారికి ఇప్పించడం ఆపదలో ఉన్నవారికి అందించడం గొప్ప సేవ అన్నారు. మానవసేవయే మాధవసేవా అని ఆయన పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు సీజనల్ వ్యాధులు దరిచేరకుండా ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహించి సేవలందించడం మహా గొప్ప విషయమని కొనియాడారు. రక్తదాన శిబిరంలో రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన యువతీ యువకులను ఆయన అభినందించారు. ఈ శిబిరంలో 42 మంది రక్తదానం చేసినట్లు క్లబ్ పిఆర్ఓ ఎంఏ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ పసుల లక్ష్మారెడ్డి, జిల్లా చైర్మన్ ఎం అంజయ్య, ఓంకారము, సభ్యులు వెంకటరెడ్డి, లక్ష్మీనారాయణ, రక్తదాత పి అంజిరెడ్డి, టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, పండగ అంజయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, భగవాన్ రెడ్డి, మోహన్ రెడ్డి, బాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, యాట నరసింహ, జహంగీర్ అలీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ నాయక్, ఎంపిటిసి రమేష్, శ్రీశైలం, రఘుపతి, శివకుమార్, మహేష్, రామస్వామి, క్లబ్ పిఆర్ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.

నిజాలను నిర్భయంగా రాసే పత్రిక తెలంగాణ గీతం-పల్లె గోపాల్ గౌడ్



ఇబ్రహీంపట్నం18(తెలంగాణగీతం) నిజాలను నిర్బయంగా రాసే పత్రిక తెలంగాణగీతం అనీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పల్లె గోపాల్ గౌడ్ అన్నారు. ఆదిబట్ల మున్సిపాలిటీలో శనివారం రోజున తెలంగాణ గీతం పత్రిక 2025క్యాలెండర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్లె గోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రారంభించిన అనతి కాలంలోనే తెలంగాణ గీతం తెలుగు దిన పత్రిక ప్రజల మన్ననలను చూరగొందని తెలిపారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడూ అధికారులు, పాలకుల దృష్టికి తీసుకొస్తూ వాటి పరిష్కారానికి తెలంగాణ గీతం పాటు పడుతోందని చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ గీతం దినపత్రిక రాష్ట్ర జర్నలిస్టలను ఆయన అభినందించారు. ఈ-పేపర్ గా వస్తూ పర్యావరణానికి తెలంగాణ గీతం పత్రిక ఎంతో మేలు చేస్తోందని, మిగతా పత్రికలు కూడా ఈ విషయంలో 'తెలంగాణ గీతం' ను అనుసరించాలని సూచించారు.

నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతి...

చౌటుప్పల్ జనవరి 18 (తెలంగాణ గీతం) శ్రీ స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతి కార్యక్రమాన్ని చౌటుప్పల్ తెలుగుదేశం మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ బడుగు లక్ష్మయ్య గారు హాజరయ్యారు వారు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ గారు తెలుగుదేశం పార్టీ స్థాపించి పేదలకు ఎనలేని సేవలు అందించారని వారిని కొనియాడారు ఈ యొక్క కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ మండల మహిళా అధ్యక్షురాలు ఢిల్లీ కళమ్మ మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ మారగోని అశోక్ గౌడ్ పాశం రఘుపతి తడక కోటేశ్వర్ ముత్యాల పాపిరెడ్డి చిలువేరు రాజు నూనె వెంకటేశం దూడల జంగయ్య ఆకుల శంకరయ్య చికూరి నరసింహ అంతటి కిష్టయ్య బోదుల గణేష్ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు

ఆర్ఎస్ఎస్ చీఫ్ చేసిన వ్యాఖ్యలపై విరుచుకుపడ్డ రాహుల్‌గాంధీ

పాట్నా : దేశ స్వాతంత్ర్యం విషయంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ విరుచుకుపడ్డారు. ఆయన రాజ్యాంగ విరుద్ధంగా వ్యాఖ్యానించారని మండిపడ్డారు. బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన" సంవిధాన్ సురక్ష సమ్మేళన్ " కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. " బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అణగారిన వర్గాలను నిర్లక్షం చేస్తున్నాయి. మైనారిటీ, దళితులు, రాజకీయాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ వారికి ఎలాంటి అధికారాలు ఉండడం లేదు. ఆర్ఎస్ఎస్ సహా మరికొన్ని సంస్థలే దేశాన్ని నడుపుతున్నాయి. దేశ సంపద కొందరు పారిశ్రామిక వేత్తల చేతుల్లోనే ఉంది.